పోటీ పరీక్షల ప్రత్యేకం

# కరెంట్ అఫైర్స్



అంతర్జాతీయ యోగా దినోత్సవం 2017 జూన్ 21 న లఖ్‌నవూలోని రమాబాయి అంబేద్కర్ మైదానంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు.

# ప్రతిభ

## మొక్కలు నాటడంలో గిన్నిస్ రికార్డు సృష్టించిన రాష్ట్రం?

**1.** భారత ఛార్టెడ్ అకౌంటెంట్ల సంస్థ (ఐసీఏఐ) వ్యవస్థాపక దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?
ఎ) ఏప్రిల్ 1 బి) మే 1
సి) జూన్ 1 డి) జులై 1

**2.** ఎనిమిదేళ్ల వయసులోనే బాల్యవివాహం అయినప్పటికీ పట్టుదలతో చదువు కొనసాగించి డాక్టరు కావాలన్న చిరకాల స్వప్నాన్ని సాకారం చేసుకునే దిశగా 2017 జాతీయ అర్హత, ప్రవేశపరీక్ష (నీట్)లో జాతీయస్థాయిలో 2612 వ ర్యాంకు సాధించి, వార్తల్లో నిలిచిన రూపా యాదవ్ ఏ రాష్ట్రానికి చెందిన యువతి?
ఎ) గుజరాత్ బి) రాజస్థాన్
సి) ఉత్తర్ ప్రదేశ్ డి) మహారాష్ట్ర

**3.** 2017 జులై 1 న 68 వ వనమహోత్సవాన్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏ జిల్లాలో ప్రారంభించారు?
ఎ) శ్రీకాకుళం బి) నెల్లూరు
సి) గుంటూరు డి) కర్నూలు

**4.** సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం ప్రతి ఏడాది ఏ రోజున మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లను ఎత్తివేసి, తెలంగాణలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తారు?
ఎ) మే 1 బి) జూన్ 1 సి) జులై 1 డి) ఆగస్టు 1

**5.** 2017 జులై 2 న ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు 12 గంటల వ్యవధిలో మొత్తం 6.67 కోట్ల మొక్కలు నాటి ఏ రాష్ట్ర ప్రభుత్వం గిన్నిస్ ప్రపంచ రికార్డు సృష్టించింది?
ఎ) కర్ణాటక బి) కేరళ
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర

**6.** భారత్‌కు కావాల్సిన 22 ప్రిడేటర్ గార్డియన్ డ్రోన్లకు సంబంధించిన లైసెన్సును ఇటీవల ఏ దేశ విదేశాంగ శాఖ జారీ చేసింది?
ఎ) రష్యా బి) అమెరికా సి) ఫ్రాన్స్ డి) జర్మనీ

**7.** ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడి బ్యాంకు (ఏఐఐబీ) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
ఎ) బీజింగ్ బి) దిల్లీ సి) టోక్యో డి) మనీలా

**8.** 'స్వచ్ఛ భారత్ సర్వే - 2017' ప్రకారం దేశంలో అత్యంత పరిశుభ్రమైన నగరం ఏది?
ఎ) భోపాల్ బి) ఇండోర్
సి) విశాఖపట్నం డి) మైసూర్

**9.** ఏడు దక్షిణాసియా దేశాలకు విస్తృత ప్రయోజనం చేకూర్చే జీశాట్ - 9 ఉపగ్రహాన్ని ఇస్రో 2017 లో ఏ రోజున జీఎస్ఎల్‌వీ - ఎఫ్ 09 రాకెట్ ద్వారా విజయవంతంగా ప్రయోగించింది?
ఎ) మార్చి 5 బి) ఏప్రిల్ 5
సి) మే 5 డి) జూన్ 5

**10.** అరుదైన సూర్య గ్రహణాన్ని పురస్కరించుకుని ఏ దేశ తపాలా సంస్థ ఇటీవల రంగులు మారే ప్రత్యేక తపాలా బిళ్లను విడుదల చేసింది?
ఎ) బ్రిటన్ బి) స్విట్జర్లాండ్
సి) చైనా డి) అమెరికా

**11.** అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) కేసినీ మిషన్ ద్వారా 'ఎన్సెలాడస్'పై పరిశోధనలు సాగిస్తోంది. 'ఎన్సెలాడస్' ఏ గ్రహానికి చెందిన ఉపగ్రహం?
ఎ) గురుడు బి) అంగారకుడు
సి) శని డి) బుధుడు

**12.** 'ది సండే టైమ్స్ రిచ్‌లిస్ట్ - 2017 ప్రకారం బ్రిటన్ శ్రీమంతుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచినవారు?
ఎ) హిందుజా సోదరులు బి) లార్డ్ స్వరాజ్‌పాల్
సి) లక్ష్మీమిత్తల్ డి) జేమ్స్ డైసన్

**13.** ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్స్ (ఏబీసీ) గణాంకాల ప్రకారం 2016 లో దేశంలో అన్ని పత్రికలు కలిపి సగటున రోజుకు ఎన్ని కాపీలు అమ్ముడయ్యాయి?
ఎ) 4.28 కోట్లు బి) 5.28 కోట్లు
సి) 6.28 కోట్లు డి) 7.28 కోట్లు

**14.** కోర్టు ధిక్కరణ అభియోగాలను ఎదుర్కొంటున్న కోల్‌కతా హైకోర్టు వివాదాస్పద న్యాయమూర్తి జస్టిస్ సి.ఎస్. కర్ణన్‌కు సుప్రీంకోర్టు ఇటీవల ఎన్ని నెలల కారాగార శిక్ష విధించింది?
ఎ) 2 నెలలు బి) 4 నెలలు
సి) 6 నెలలు డి) 8 నెలలు

**15.** ఇటీవల ఏ నగరంలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు?
ఎ) పారిస్ బి) కొలంబో
సి) న్యూయార్క్ డి) బీజింగ్

**16.** ఇటీవల ఏ మాల్‌వేర్ దాడుల వల్ల ప్రపంచవ్యాప్తంగా కంప్యూటర్ల వ్యవస్థ అస్తవ్యస్తం అయ్యింది?
ఎ) పెత్యా బి) వాన్నక్రై సి) గోల్డెన్ ఐ డి) ఎ, బి

**17.** 2017 మే 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు 'బెల్ట్ అండ్ రోడ్ ఫోరమ్ (బీఆర్ఎఫ్)' సదస్సును ఎక్కడ నిర్వహించారు?
ఎ) బీజింగ్ బి) దిల్లీ సి) మాస్కో డి) లండన్

**18.** 2017 మేలో భారత్‌లో పర్యటించిన పాలస్తీనా అధ్యక్షుడు ఎవరు?
ఎ) బెంజమిన్ నెతన్యాహు బి) మహ్మద్ అబ్బాస్
సి) అష్రాఫ్ ఘని డి) మమ్నూన్ హుసేన్

**19.** ఆంధ్రప్రదేశ్ తరపున తొలి అర్జున అవార్డు గ్రహీత డెన్నిస్ స్వామి ఇటీవల హైదరాబాద్‌లో మరణించారు. ఈయన ఏ క్రీడలో ప్రసిద్ధి?
ఎ) బాక్సింగ్ బి) కబడ్డీ
సి) బ్యాడ్మింటన్ డి) వెయిట్ లిఫ్టింగ్

**20.** ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'యాంటీ ప్రాఫిటరింగ్' అనే పదం ఏ అంశంతో సంబంధం కలిగి ఉంది?
ఎ) రాష్ట్రపతి ఎన్నిక బి) పెద్దనోట్ల రద్దు
సి) జీఎస్‌టీ డి) క్రికెట్ సంస్కరణలు

**21.** పారిస్ వాతావరణ ఒప్పందాన్ని అంగీకరించని దేశం ఏది?
ఎ) సిరియా బి) నికరాగువా
సి) అమెరికా డి) పైవన్నీ

**22.** ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల జరిపిన ఏ దేశ పర్యటనలో భాగంగా నాగ్‌పుర్ - సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందం కుదిరింది?
ఎ) అమెరికా బి) ఫ్రాన్స్ సి) రష్యా డి) జర్మనీ

**23.** ప్రపంచంలోనే తొలిసారిగా 2018 లో సూర్యుడి సమీపంలోకి 'పార్కర్ సోలార్ ప్రోబ్' అనే వ్యోమనౌకను పంపనున్నట్లు ఇటీవల ఏ దేశం ప్రకటించింది?
ఎ) రష్యా బి) అమెరికా
సి) చైనా డి) జపాన్

**24.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.
ఎ) వృద్ధాప్యం కారణంగా సింహాసనాన్ని పరిత్యాగం చేయడానికి జపాన్ చక్రవర్తి అకిహితోకు అనుమతి ఇస్తూ 2017 జూన్‌లో జపాన్ దిగువసభ బిల్లును ఆమోదించింది.
బి) ఈ సింహాసనాన్ని అధిరోహించే వారు మరణించే వరకు చక్రవర్తిగా కొనసాగాలనే సంప్రదాయం ఉంది. మధ్యలో పదవీ విరమణ చేయడానికి వీలు లేకపోవడంతో ప్రత్యేకంగా చట్టం చేయాల్సి వచ్చింది.
సి) జపాన్ సింహాసనాన్ని 'చేమంతి సింహాసనం'గా వ్యవహరిస్తారు. తాజా బిల్లును ఎగువసభ కూడా ఆమోదించిన అనంతరం అకిహితో పెద్ద కుమారుడు నరుహితో చక్రవర్తి కానున్నారు.
డి) పైవన్నీ

**25.** ఆరు ముస్లిం దేశాల పౌరులు అమెరికాలోకి అడుగు పెట్టకుండా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వివాదాస్పద నిషేధాన్ని విధించారు. ఈ ఆరు దేశాల్లో లేని దేశాలను గుర్తించండి.
ఎ) ఇరాన్, లిబియా బి) సోమాలియా, సుడాన్
సి) సౌదీ అరేబియా, ఖతార్ డి) సిరియా, యెమెన్

**26.** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఒంటరి మహిళలకు జీవనభృతి అనే పథకం కింద లబ్ధిదారులకు నెలకు ఎంత మొత్తం చొప్పున భృతి చెల్లిస్తారు?
ఎ) రూ. 500 బి) రూ. 1,000
సి) రూ. 1,500 డి) రూ. 2,000

**27.** భారత జులాజికల్ సర్వే, బొటానికల్ సర్వే గణాంకాల ప్రకారం భారత్‌లో గతేడాది మొత్తం ఎన్ని రకాల కొత్త వృక్ష, జంతుజాతులను గుర్తించారు?
ఎ) 399 బి) 499 సి) 599 డి) 699

**28.** కేంద్ర ఎన్నికల సంఘం రాజ్యాంగంలోని ఎన్నో ఆర్టికల్ ప్రకారం కొత్త రాష్ట్రపతి ఎన్నిక కోసం ఇటీవల షెడ్యూల్ విడుదల చేసింది?
ఎ) 60 బి) 62 సి) 64 డి) 66

**29.** ఇటీవల జరిగిన బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో భారత సంతతి వ్యక్తులు ఎంతమంది విజయం సాధించారు?
ఎ) 10 బి) 12 సి) 14 డి) 16

**30.** ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'సాత్' (SATH) పూర్తి రూపం ఏమిటి?
ఎ) సస్టెయినబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్
బి) సస్టెయినబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హయ్యర్ ఎడ్యుకేషన్
సి) సస్టెయినబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హెల్త్ ఇష్యూస్
డి) సస్టెయినబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హైజీనిక్ కండిషన్స్

**31.** ఫ్రెంచ్ ఓపెన్ - 2017 మహిళల సింగిల్స్ విజేత?
ఎ) సిమోనా హలెప్, రుమేనియా
బి) జెలెనా వొస్టాపెంకో, లాత్వియా
సి) సెరెనా విలియమ్స్, అమెరికా
డి) ముగురుజ, స్పెయిన్

**32.** మహాత్మాగాంధీ స్థాపించిన సబర్మతి ఆశ్రమం ఏ రోజుతో వందేళ్లను పూర్తి చేసుకుంది?
ఎ) 2017 ఏప్రిల్ 17 బి) 2017 మే 17
సి) 2017 జూన్ 17 డి) 2017 జులై 17

**33.** అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే)లో న్యాయమూర్తిగా ఇటీవల భారత్ తమ అభ్యర్థిగా తిరిగి ఎవరిని సిఫారసు చేసింది?
ఎ) జస్టిస్ ఫాలి నారిమన్ బి) జస్టిస్ నాగేంద్రసింగ్
సి) జస్టిస్ బి.నరసింగ్‌రావు
డి) జస్టిస్ దల్వీర్ భండారీ



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

**34.** టీమ్ ఇండియా కోచ్ పదవికి ఇటీవల ఎవరు రాజీనామా చేశారు?
ఎ) రవిశాస్త్రి బి) సౌరవ్ గంగూలీ
సి) అనిల్ కుంబ్లే డి) రాహుల్ ద్రవిడ్

**35.** 'జపాన్ పర్యావరణ పురస్కారం - 2017 గెలుచుకున్న భారత్‌కు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్త?
ఎ) శ్రీహరిచంద్ర ఘాట్కే బి) కైలాష్‌చంద్ సాహా
సి) భన్వర్‌లాల్ గుప్తా డి) కుష్వంత్ చౌదరి

**36.** అమెరికాలోని ఏ రాష్ట్రం ఇటీవల బాల్య వివాహాలను నిషేధిస్తూ చట్టం చేసింది?
ఎ) కాలిఫోర్నియా బి) న్యూయార్క్
సి) ఫ్లోరిడా డి) టెక్సాస్

**37.** 'ప్రపంచ జనాభా భావి అంచనాలు: 2017 సవరణ' పేరుతో ఐరాస ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగం ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం ఏ సంవత్సరం నాటికి మన దేశ జనాభా చైనా జనాభాను మించి పోతుంది?
ఎ) 2022 బి) 2024 సి) 2026 డి) 2028

**38.** అంతర్జాతీయ ఆర్థిక సంఘం (ఐఈఏ) అధ్యక్షుడిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన భారతీయుడు ఎవరు?
ఎ) కౌశిక్ బసు బి) అవినాష్ దీక్షిత్
సి) రఘురాం రాజన్ డి) అరవింద్ సుబ్రహ్మణ్యం

**39.** ఆకర్షణీయ నగరాల కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఏ రోజున ప్రారంభించింది?
ఎ) 2014 జూన్ 25 బి) 2015 జూన్ 25
సి) 2016 జూన్ 25 డి) 2017 జూన్ 25

**40.** ఛాగోస్ ఆర్కిపెలాగో ద్వీపంపై ఏ రెండు దేశాల మధ్య ఉన్న వివాదం ఇటీవల వార్తల్లోకి వచ్చింది?
ఎ) మారిషస్ - బ్రిటన్ బి) మాల్దీవులు - పాకిస్థాన్
సి) తైవాన్ - చైనా డి) ఇజ్రాయెల్ - పాలస్తీనా

**41.** దేశంలోనే తొలిసారిగా ఏ రాష్ట్రంలో చేపట్టిన జలాంతర్గత మెట్రో సొరంగం పనులు ఇటీవల పూర్తయ్యాయి?
ఎ) తమిళనాడు బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) పశ్చిమ్ బంగ

**42.** పాస్‌పోర్టు సేవా దివస్‌ను ఏ రోజున నిర్వహిస్తారు?
ఎ) జూన్ 24 బి) జూన్ 26
సి) జూన్ 28 డి) జూన్ 30

**43.** 'అడ్వయిజ్ అండ్ డిసెంట్ : మై లైఫ్ ఇన్ పబ్లిక్ సర్వీస్' పుస్తకాన్ని రచించిన ఆర్‌బీఐ మాజీ గవర్నర్?
ఎ) సి. రంగరాజన్ బి) బిమల్ జలాన్
సి) వై.వి. రెడ్డి డి) దువ్వూరి సుబ్బారావు

**44.** జాతీయ నూతన విద్యావిధానం తుది ముసాయిదా రూపకల్పనకు ఎవరి నేతృత్వంలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ కమిటీని ఏర్పాటు చేసింది?
ఎ) మంజుల్ భార్గవ బి) కె. కస్తూరి రంగన్
సి) నవీన్ చావ్లా డి) విజయేంద్రనాథ్ కౌర్

### జవాబులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1–డి | 9–సి | 17–ఎ | 25–సి | 33–డి | 41–డి |
| 2–బి | 10–డి | 18–బి | 26–బి | 34–సి | 42–ఎ |
| 3–సి | 11–సి | 19–ఎ | 27–బి | 35–ఎ | 43–సి |
| 4–సి | 12–ఎ | 20–సి | 28–బి | 36–బి | 44–బి. |
| 5–సి | 13–సి | 21–డి | 29–బి | 37–బి | |
| 6–బి | 14–సి | 22–సి | 30–ఎ | 38–ఎ | |
| 7–ఎ | 15–బి | 23–బి | 31–బి | 39–బి | |
| 8–బి | 16–డి | 24–డి | 32–సి | 40–ఎ | |

### శ్యామ్ శరణ్ నేగి



- స్వతంత్ర భారత్‌లో మొట్టమొదటి ఓటు వేసిన శ్యామ్ శరణ్ నేగి 2017 జులై 1 న తన వందో పుట్టిన రోజును జరుపుకున్నారు.
- హిమాచల్‌ప్రదేశ్ కిన్నౌర్ జిల్లాకు చెందిన ఆయన 1951 లో దేశంలో తొలిసారి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అందరి కంటే ముందు ఓటు వేశారు.
- ఇప్పటి వరకు 16 సార్లు లోక్‌సభ ఎన్నికల్లో, 12 సార్లు అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఓటు వేశారు. 2014 లో హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికల సంఘం ఈయన్ని ప్రచారకర్తగా నియమించింది.